ప్రజాశక్తి
ఆదివారం 06 ఆగస్టు 2023
5
కర్నూలు





ఐలు జిల్లా మహాసభలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయవాది కొత్తూరు సురేష్ కుమార్

పాలకుల నిర్లక్ష్యంతో కర్నూలుకు కరువు

-ప్రాజెక్టుల నిర్మాణం డిమాండు కొత్తతి కాదు -7న మహా ధర్నాను జయప్రదం చేయండి
-మహాపాదయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్


కోడుమూరు మండలం ప్యాలకుర్తిలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి -కోడుమూరు/ గూడూరు

పాలకుల చేతగాని తనంతోనే కర్నూలు కరువుకు కారణమని, ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిధులు కోరడం అనేది ఇప్పటి సమస్య కాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ అన్నారు. కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాపాదయాత్ర నాల్గవ రోజు కోడుమూరు పట్టణం నుండి ప్రారంభమై ప్యాలకుర్తి, రామదుర్గం (కోత్తూరు), పెంచికలపాడు మీదుగా నాగలాపురం చేరింది. ప్యాలకుర్తిలో కోడుమూరు మండల కార్యదర్శి ఎస్ఎం.గఫూర్ మియా అధ్యక్షతన జరిగిన బహిరంగసభను ఉద్దేశించి వి.రాంభూపాల్ మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రం రెండుగా విడిపోయిన తర్వాత, ప్రభుత్వం వేసిన శ్రీకృష్ణ కమిషన్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రాధాన్యత గురించి తెల్పి చెప్పిందని, కేవలం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీల చేతగానితనం కారణంగానే కర్నూలు జిల్లా మరింత కరువు కోరలలో చిక్కుకుందని తెలిపారు. విడిపోయిన రాష్ట్రం అభివృద్ధి కావడానికి ప్రత్యేక హోదాను ఇవ్వడంతో పాటు, రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వాలని ప్రభుత్వాలు నియమించిన కమిషన్లు తెల్పి చెప్పినా నేటికీ అమలుకు నోచుకోకపోవడం అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేల చేతగాని తనమే ప్రధాన కారణమని విమర్శించారు. రాష్ట్రాల ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉన్న సమస్యలను పరిష్కరించకపోగా కొత్త సమస్యలను తీసుకొచ్చి పెడుతోందన్నారు. డబుల్ ఇంజన్ పేరుతోటి రాష్ట్రాల్లోను అధికారాన్ని అప్పజెప్పితే మరింత వేగంగా అభివృద్ధి చేస్తామని బీరాలకు పోయే బిజెపి ప్రభుత్వం ఇప్పటికే అధికారంలో ఉన్న మణిపూర్ రాష్ట్ర అగ్గిరా మండుతుందన్నారు. వేలాది మంది ప్రజలను మధ్య ఉద్రిక్తల బట్టలూడదీసి తీస్తే అత్యాచారం చేసిన ఘటనను బయటికి రానివ్వకుండా అడ్డుకున్న ఘనత ఈ డబుల్ ఇంజన్ సర్కారేదేనని అన్నారు. అంతటితో ఆగక ఆ మంటలు పక్కనున్న రాజస్థాన్, హర్యానాకు కూడా అంటుకున్నాయన్నారు. దేశంలో అల్లకల్లోలం సృష్టిస్తూ, రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసి, జిల్లాలను కష్టాల ఊబిలోకి నెట్టిన బిజెపిపై పోరాడకుండా వైసిపి టిడిపిలు దాని పాదాల చెంతన చేరి భజన చేస్తున్నాయన్నారు. మరో పార్టీ పెట్టి ప్రశ్నించడమే నాపని అన్న నాయకుడు కొన్ని రోజులు చేగువేరా ఫొటో పెట్టి వామపక్షాలతో వచ్చాడన్నారు. ప్రత్యేక హోదా పక్క కేంద్ర ప్రభుత్వం పాచిపోయిన లడ్డును చేతిలో పెట్టిందన్నారని, మనమైతే పాచిపోయిన లడ్డును చెత్త కుప్పలో పడేస్తామని, కాని నేడు జనసేనాని ఆ పాచిపోయిన లడ్డునే భుజాలపైన ఎత్తుకొని తిరుగుతున్నారన్నారు. రాష్ట్రం జిల్లా ఎండిపోయినా పర్వాలేదు మా కడుపులు నిండితే చాలు అనుకున్న ఈ పాలకుల విధానాలను ఎండగట్టాలన్నారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధిని కోరుతూ సిపిఎం నిర్వహించే ఈ మహా పాదయాత్రను బలపరిచి, 7న కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నాలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సాయంత్రం నాగలాపురంలో జరిగిన బహిరంగసభలో వి.రాంభూపాల్, సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు పి.నిర్మల మాట్లాడుతూ మతోన్మాదుల పాలనలో దేశం రావణకాష్టంలా మారిందని అన్నారు. మహిళలకు కాదు బడుగుబలహీనులకు కూడా రక్షణ లేదన్నారు. ఒక్క మణిపూర్ రాష్ట్రం కాదు హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో కులం,మత, జాతుల మధ్య కేంద్ర పాలకులు చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలపై విపరీతమైన భారాలు మోపి పాలకులు సంపదలు దోచుకుంటున్నారన్నారు. మహా పాదయాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు, జి.రామకృష్ణ, వెంకటేషులు, కెవి.నారాయణ, జిల్లా నాయకులు ఎండి.ఆనంద్ బాబు, వీరశేఖర్, నగేష్, గురుశేఖర్, విజయ్, అబ్దుల్లా, రాఘవేంద్ర, జె.మోహన్, విజయమ్మ, నరసింహులు, స్వాములు, కృష్ణ, కరుణాకర్, శేషాద్రి, ఈరన్న తోపాటు మరో వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాపాదయాత్రకు అపూర్వ ఆదరణ

మహాపాదయాత్ర ఈనెల 2న తొలిరోజున ప్రారంభానికి ఆదోనిలో వేలాది మంది తరలి వచ్చారు. దారిపొడవునా మహాపాదయాత్రపై పూలు జల్లారు. ఆర్‌పిలు, అంగన్‌వాడీలు, కార్మికులు, విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వినతిపత్రాలు ఇచ్చారు. శుక్రవారం గూడూరు మండలం పెంచికల పాడు, నాగలాపురంలో కార్మికులు, మహిళలు, ఆశాలు, ఆర్‌పిలు మహాపాదయాత్రకు భారీ స్వాగతం పలికారు. పాదయాత్రలో ఆదోని నుంచి నడుచుకుంటూ వచ్చిన సిపిఎం నాయకులకు పూలదండలువేశారు. వివిధ సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం విశ్వభారతి క్యాన్సర్ హాస్పిటల్ నుంచి పెంచికల పాడు వరకు పాదయాత్ర వర్షంలోనే కొనసాగింది. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలని, పరిశ్రమలు నెలకొల్పాలని, రైతులను ఆదుకోవాలని జిల్లా సమగ్రాభివృద్ధికి రూ10వేల కోట్లు కేటాయించాలని పెద్దపెట్టున నినాదాలు చేస్తూ పాదయాత్ర కొనసాగింది. ఆయా సెంటర్లలో ప్రజలనుద్దేశించి సిపిఎం నాయకులు మాట్లాడారు. విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేశారు.



మహాపాదయాత్రనుద్దేశించి మాట్లాడుతున్న జి.రామకృష్ణ


పెంచికల పాడులో గౌస్‌దేశాయికి వినతిని ఇస్తున్న ఆర్‌పిలు, అంగన్‌వాడీలు

రాజ్యాంగ విలువలు అంతరిస్తున్నాయి

సుప్రీంకోర్టు న్యాయవాది , ఎపిసిఎల్ఎ స్టేట్ జనరల్ సెక్రటరీ కొత్తూరు సురేష్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మతతత్వ పార్టీ అధికారంలో ఉండడంతో రాజ్యాంగ విలువలు అంతరిస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయవాది ఏపి సిఎల్ఎ స్టేట్ జనరల్ సెక్రెటరీ కొత్తూరు సురేష్ కుమార్ అన్నారు. శనివారం కర్నూలు ఎస్‌వి. కాంప్లెక్స్ లోని మినీ హాలులో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) కర్నూలు జిల్లా నాల్గవ మహాసభలు కెంగార కుమార్ అధ్యక్షతన జరిగాయి. ముఖ్యఅతిథిగా కొత్తూరు సురేష్ కుమార్ 'భారత రాజ్యాంగం పౌర హక్కులు ప్రాథమిక విధులు' అంశంపై మాట్లాడారు. ఐలు చేయాల్సిన పనిని ఆయన గుర్తు చేశారు. కర్నూలులో మానవ హక్కుల సంఘం కమిషన్‌ను ఏర్పాటు చేశారని, అందులో సిబ్బందిని నియమించలేదన్నారు. పోరాటాల ఫలితంగా కాంట్రాక్టు బేసిక్ పై పని చేసే సిబ్బందిని నియమించారన్నారు. సంక్షోభ సమయంలో కూడా ఐలు పనిచేస్తుందని చెప్పారు. జూనియర్ సివిల్ జడ్జి శిక్షణతో పాటు ఇతర సర్వీసులు నిర్వహిస్తోందన్నారు. న్యాయవాదుల రక్షణ కోసం పని చేస్తుందని చెప్పారు. ప్రాథమిక విధులు అమలు చేయకపోవడంతో పౌరహక్కులు ఉల్లంఘించబడ్డాయన్నారు. 1976లో ప్రాథమిక విధులు వచ్చాయని, అందు రాజ్యాంగానికి విధేయులుగా ఉండాలని, జాతీయ గీతం జెండాను గౌరవించాలని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించేది పౌరులేనని, నాయకులకు ఉండదన్నారు. 1998లో నైతిక విలువలు పతనం అయ్యాయని, పాలకులు దేశాన్ని పట్టించుకోవడం లేదని చెప్పారు. మణిపూర్‌లో జరిగిన సంఘటన హేయమైనదిగా చెప్పారు. ప్రతిపౌరుడు భయం లేకుండా సంతోషంగా ఉంటూ స్వేచ్ఛగా తల ఎత్తుకొని తిరిగే విధంగా ఉండాలన్నారు. పంజాబ్, ఢిల్లీ మహారాష్ట్రలలో రాజ్యాంగాన్ని గౌరవించడం లేదన్నారు. మనం ముందు పాటిస్తే అందరూ పాటిస్తారని ప్రతి పబ్లిక్ ఆఫీసులో ప్రాథమిక విధులను అమలు చేయాలని చెప్పారు. ఉన్నత స్థానాల నుండే మార్పు రావాలన్నారు. చిన్నస్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. మానవుడు మారణంతవరకు చట్టాలు ఏమి చేయలేవని అన్నారు. 2018 -19 లో వచ్చిన ఫేక్ న్యూస్ వల్ల 38 మందిని చంపేశారన్నారు. భారతదేశంలోమత విద్వేషాలు రెచ్చగొట్టే సమయంలో న్యాయవాదులుగా మనం ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ఐదవ ఎస్టేట్ అయినటువంటి మనలను మనం కాపాడుకోవాలని, మనిషి జంతువులను దాటేసి క్రూర జంతువులా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ లో పోలీసులు కాపాడుకోలేకపోయారని చెప్పారు. భారతదేశంలో నీతి నిజాయితీగల వారు లేరని రెండవ స్వాతంత్ర పోరాటం జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. లౌకిక రాజ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జాతీయ జెండాను గౌరవించడం లేదని మత పిచ్చి వల్ల భారతదేశం నాశనం అవుతుందని పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాది నరేంద్రనాథ్, భాస్కర్, డి.వెంకట్ స్వామి, లక్ష్మన్న, రవికుమార్ మాట్లాడారు. అనంతరం న్యాయవాది లక్ష్మన్న శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం హైకోర్టును కర్నూల్ లో ఏర్పాటు చేయాలి. జూనియర్ న్యాయవాదులకు పదివేలు వేతనం ఇవ్వాలి. న్యాయవాదులకు 20 లక్షల వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేయాలి. కోర్టు భవనాలు శిథిలావస్థకు చేరాయి పునః నిర్మించాలి. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను హత్యలను నివారించేందుకు న్యాయమూర్తులకు రక్షణ కల్పించాలి. మణిపూర్ ఘటనలో స్త్రీలపై జరిగిన సంఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని తీర్మానాలు ప్రవేశ పెట్టారు. ప్రతినిధులు చప్పట్లతో తమ ఆమోదాన్ని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్ను కున్నారు. ఈ సభలో ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు, నూతన గౌరవాధ్యక్షులు డి.వెంకట్ స్వామి, కన్జ్యూమర్ ఫోరం జడ్జి టి. నారాయణ రెడ్డి, కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.నాగభూషణం నాయుడు, కర్నూలు బార్ అధ్యక్షులు మాజీ జనరల్ సెక్రెటరీ బి.చంద్రుడు, ఐఎఎల్ జిల్లా జనరల్ సెక్రెటరీ రవికాంత రెడ్డి, ఐలు నగర అధ్యక్ష, కార్యదర్శి వి.రవికుమార్, ఎస్.లక్ష్మన్న, జిల్లా నలుమూలల నుండి వచ్చిన న్యాయవాదులు పాల్గొన్నారు.

పోరు యాత్రకు భారీ స్పందన

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

రాజకీయంగా అత్యున్నతమైన ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, ముఖ్య మంత్రులుగా జిల్లా నుంచి ఎందరో ఎన్నో పదవులు పొందారు. కర్నూలు జిల్లా అభివృద్ధికి చేసింది శూన్యం. జిల్లాలో ఒక్క పరిశ్రమ కూడా లేదు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలూ లేవు. విద్య, వైద్యంలో జిల్లా వెనుకబాటుతనంలో ఉంది. సహజ వనరులు ఎన్నీ ఉన్నా పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధిలో జిల్లా అట్టడుగున ఉంది. పాలకులకు పదవులు తప్ప జిల్లా అభివృద్ధి ఏమాత్రం పట్టడం లేదు. నిద్ర నటిస్తున్న పాలకులను తట్టి లేపి, సాగు నీటిలో న్యాయమైన వాటా రాబట్టుకునేందుకు, జిల్లా సమ గ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో పోరు బాట సాగుతోంది. మహా పాదయాత్ర పేరుతో ఆదోని నుంచి కర్నూలు వరకూ పాదయాత్ర చేపడుతున్నారు. బుధవారం ఆదోనిలో ప్రారంభమైన పాదయాత్ర తొలి రోజు బనవాసి ఫారం వరకు సాగింది. రెండో రోజు గోనెగండ్ల వరకు, మూడో రోజు కోడుమూరు వరకు, నాలుగో రోజు నాగలాపురం వరకు సాగింది. జిల్లా సమగ్రాభివృద్ధికి చేస్తున్న మహా పాదయాత్ర ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరిస్తూ నాయకులు ముందుకు సాగుతున్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని, జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కర్నూలు జిజిహెచ్‌ను ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని, జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. 7న కలెక్టరేట్ ఎదుట మహాధర్నాతో పాదయాత్ర ముగియనుంది. ఈ మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు కోరారు.

ప్రాజెక్టులు వరద...

జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టుతో పాటు కర్ణాటకలోని తుంగభద్ర ప్రాజెక్టులకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ కర్ణాటకలో కురిసిన వర్షానికి తుంగభద్ర జలాశయానికి వరద నీరు వచ్చి చేరుతోంది.

అవీ..ఇవీ..అన్నీ..

మహిళలపై హింసకు వ్యతిరేకంగా ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన పోరు యాత్ర జిల్లాలో సాగింది. ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఎం ఉద్యమ నిర్మాత షడక్ మూడో వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పలు ప్రాంతాల్లో నివాళు లర్పించారు.



ఎంఇఒలపై చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఏ మండలంలో అయినా బడి ఈడు పిల్లలు పాఠశాలలకు వెళ్లకపోతే సంబంధిత ఎంఇఒలపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన అధికారులను హెచ్చరించారు. శనివారం సాయంకాలం జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో వివిధ అంశాల మీద టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సిస్టం డ్రాప్ అవుట్లు ,స్కూల్ డ్రాప్ అవుట్‌లు, పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు , బడి వయసు కలిగి బడి బయట ఉన్న పిల్లలను స్కూల్లో చేర్పించి వారిని స్టూడెంట్ ఇన్ఫోలో అప్‌డేట్ చేయించే బాధ్యత జిల్లా విద్యాధికారి , అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సర్వ శిక్ష అభియాన్ పి.,ఎంఇఒలదేనని టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతూ స్టూడెంట్ ఇన్ఫోలో రాని వెయ్యి మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న 23,000 విద్యార్థులను జ్ఞానభూమి పోర్టల్ నుండి స్టూడెంట్స్ ఇన్ఫోలోకి మార్పించడం ఆర్‌ఐఒ , డివిఇఒల బాధ్యత అని తెలిపారు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని వాలంటీర్లు వారు చేసిన తప్పులని సరిదిద్దుకోవాలని, వాలంటీర్లు తప్పులు చేయకుండా సరైన సమాచారాన్ని వారి యాప్ లో అప్లోడ్ చేసే విధంగా ఎంపిడిఒలు మున్సిపల్ కమిషనర్లు, జెడ్పి సిఇఒ, మానిటర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి జిఇఆర్ వివరాలను యాప్‌లో అప్లోడ్ చేయాల్సిందిగా ఎస్ఎస్ఎ అడిషనల్ పిడిని ఆదేశించారు. 8వ తారీకు సాయంకాలం లోపల మొత్తం విద్యార్థుల వివరాలు యాప్‌లో అప్లోడ్ చేసి జిఇఆర్ వంద శాతం సాధించాలని పేర్కొన్నారు. ఏ మండలంలో నైనా విద్యార్థులు బడి, కాలేజీ బయట ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


టిజి భరత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బిటి.నాయుడు , సోమిశెట్టి

వైభవంగా టిజి భరత్ జన్మదిన వేడుకలు

60 వేల మందికి విందు భోజనాలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జన్మదిన వేడుకల సందర్భంగా తనను ఆశీర్వదించిన ప్రజలందరికీ కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి భరత్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం నగరంలోని ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో టిజి భరత్ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. కర్నూలు ప్రజలు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. టిజి భరత్ ను ప్రత్యక్షంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు టిజి భరత్ ప్రజలతో కలిసి బర్త్‌డే వేడుకలు నిర్వహించారు. టిడిపి నేతలు, కార్యకర్తలు, టిజి అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సుమారు 60 వేల మందికి విందు భోజనం పెట్టారు. టిజి భరత్ మాట్లాడుతూ తమపై ప్రేమ చూపిస్తున్న కర్నూలు ప్రజలందరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ప్రజాసేవలో టిజి కుటుంబం ఎప్పుడూ ఉంటుందన్నారు. తన తండ్రి టిజి వెంకటేష్ కర్నూలు ప్రజలకు ఎంతో సేవ చేశారని.. అదే బాటలో తాను కూడా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. తాను ఈ స్థానంలో ఉన్నానంటే అందుకు తన తండ్రి టిజి వెంకటేష్ కారణమన్నారు. భరత్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. అంతకుముందు అభిమానులు టిజి.భరత్ కు భారీగజమాలతో సత్కరించారు. కుల,మతాలకు అతీతంగా ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. టిడిపి నేతలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బిటి నాయుడు, ఆకెపోగు ప్రభాకర్, తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - సి బెళగల్ : ప్రతి ఒక్కరిలో తరచూ సంభవించే నులి పురుగులను నివారించేందుకు అందరూ కృషి చేయాలని వైద్యాధికారి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పరిషత్ కార్యాలయంలో ఎంఇఒ-1 జ్యోతి, ఎంఇఒ -2 ఆదమ్ బాషాల సమక్షంలో హెచ్‌ఎంలతో సమీక్షించారు. ఇక్కడే ఈ నెల 10న అంతర్జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఉందని గుర్తు చేశారు. అలాగే విద్యార్థులకు తగిన మందులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

ప్రకృతి వ్యవసాయసాగు పద్ధతులు పాటించి పండించిన ఆహారం తినడం వలన ఆరోగ్యంగా ఉంటాని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్, కన్సల్టెంట్ లక్ష్మయ్య సూచించారు. ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన ఆకుకూరలను, కూరగాయలను అందించిన వాళ్లం అవుతామని జిల్లా సమైక్య సమావేశంలో తెలిపారు. శనివారం తాండ్రపాడు టిటిడిసి సమావేశపు హాల్లో జిల్లా సమైక్య అధ్యక్షురాలు సీతాలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. చంద్రశేఖర్, లక్ష్మయ్య మాట్లాడారు. మహిళా సంఘాల్లో పాలం ఉన్న సభ్యులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలన్నారు. వ్యవసాయానికి అయ్యే ఖర్చు తగ్గి, ఆదాయం పెరుగుతుందని తెలిపారు. మహిళా రైతులకు, ప్రజలందరికీ అవగాహన కల్పించడమే ఏపిసిఎన్ఎఫ్ ప్రాజెక్టు లక్ష్యమని తెలిపారు. ఉద్దేశ్యం, ఆవశ్యకత, %ఆరోగ్యశ్రీ% ప్రాజెక్ట్ నిర్మాణం, అమలు విధానం. మరియు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, యూనిట్ స్థాయి, గ్రామ స్థాయి %ఆ% సంస్థ స్థాయి గురించి, సిబ్బంది విధులు బాధ్యతల తో పాటు ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం నిర్వహిస్తున్న గ్రామాల్లో పొదుపు సంఘాల్లోని మహిళలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, ప్రకృతి వ్యవసాయం చేయించేందుకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంతో కృషి చేయాలని తెలియజేశారు. సిబ్బంది ద్వారా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లోని మోడల్స్ అన్ని సంఘాల్లోని మహిళలకు తెలియజేసి అవగాహన కల్పిస్తారని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. అలాగే అంతర పంటలు లాభాల గురించి, ప్రకృతి వ్యవసాయం లో వాడుతున్న మనజీవామృతం, ద్రవజీవామృతం, కషాయాలు తయారు చేసుకుని చేసే ప్రధాన పంటలకు అయ్యే ఖర్చు అంతర పంటల ద్వారా వస్తుందని తెలిపారు. అలాగే రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వల్ల అనేక విధాలైన దుష్పరిణామాలు జరిగాయి. వ్యవసాయంలో పెట్టుబడులు పెరిగి ఆదాయం తగ్గుతున్నది. ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం వలన భూసారం తగ్గిపోతున్నది. రసాయనిక వ్యవసాయంలో పండిన పంట ఉత్పత్తులను వినియోగించటం వలన ప్రజలు అనారోగ్యాల గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ బి యాంకర్ పర్సన్స్ ప్రభావతి, శ్రీనివాసులు, కాశీ, అశోక్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సందీప్ కుమార్, మోహన్, శ్వేత, భుజేశ్వరుడు మండల మహిళ సమైక్య అధ్యక్షులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్

రాక్షసపాలన అంతం కావాలి

టిడిపి జిల్లా అధ్యక్షులు బి టి నాయుడు

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టకపోవడం వల్ల, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు రూపకల్పనచేసి నిర్మించినందుకే నేడు ప్రాజెక్టుల సందర్శన చేస్తున్నారని టిడిపి కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు బి.టి.నాయుడు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు ఇన్చార్జ్ ఆకెపోగు ప్రభాకర్ అన్నారు. దీనివల్ల ప్రజలకు వైసిపి ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో అనుసరించిన చేతగాని తనం భయటపెడుతున్నారన్న దురుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన మంత్రులచేత చంద్రబాబు నాయుడు పై దాడులకు ఉసిగొలుపుతున్నారన్నారు. శుక్రవారం చంద్రబాబు పుంగనూరు నియోజకవర్గములో పర్యటించిన చంద్రబాబు కాన్వాయని అడ్డుకొని వైసిపి రౌడీమూకలు తెలుగుదేశం పార్టీ శ్రేణులపై దాడులకు పూనుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాగడాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.



ఐలు కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా సింగరాజు లక్ష్మన్న, కెంగార కుమార్

ప్రజాశక్తి-కర్నూలు లీగల్

కర్నూలు సిటీలో శనివారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ 4వ జిల్లా జరిగింది. ఈ సందర్భంగా మహాసభ కర్నూలు జిల్లా ఐలు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా సింగరాజు లక్ష్మన్న, కెంగారకుమార్ ఎన్నికైనారు. అలాగే 12 మందిని కార్యదర్శ సభ్యులుగాను, 18 మంది జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకుంది.


కె.కుమార్,


ఎస్.లక్ష్మన్న

7,8 తేదీలలో దీక్షలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఈనెల 7 8 తేదీల్లో జరుగు దీక్షలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు అంజి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీఆర్ఏలకు గత ప్రభుత్వం రూ.6500 నుండి రూ.10,500 వరకు జీతం పెంచారన్నారు. టిఎ 50 నుండి 100 పెరిగిందన్నారు. డిఎ 100 నుండి 300 పెంచారన్నారు. ఇంటర్మీడియట్ క్వాలిఫికేషన్ మీద గ్రేడ్ వన్ ప్రమోషన్ ఇచ్చి 45 రోజులు సర్వే ట్రైనింగ్ ఇచ్చే వారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక టిఏ, డీఏ లు తొలగించి ఒక్కో వీఆర్ఏకి 19,200 రికవరి చేసిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని, 55 సంవత్సరాలు పైబడిన వారింట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఎన్నాం లేకుండా ఇంటర్మీడియట్ మీద గ్రేడ్ వన్ వీఆర్ఓ ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కర్నూలు ధర్నా చౌక్ దగ్గర రెండు రోజులు పాటు దీక్షలు చేస్తున్నామన్నారు. ప్రతి వీఆర్ఏ కూడా పాల్గొని దీక్షలను జయప్రదం చేయాలని కోరారు.

గుండ్రేవులలో పొలంబడికి స్పందన

ప్రజాశక్తి -సి బెళగల్

మండలంలోని గుండ్రేవులలో పొలంబడి కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని ఎఒ మల్లేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన సమక్షంలో జరిగిన పొలంబడికి రైతులు భారీ సంఖ్యలో పాల్గొని పంటలపై సస్యరక్షణ పద్ధతులను, సేంద్రియ ఎరువుల వినియోగాలపై అవగాహన కల్పించారు. ఆహార పంటలపై రైతులు ఆసక్తి పెంచుకోవాలని, రైతులకు సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి - దేవనకొండ


మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరామ్

ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయమని రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. శనివారం మండలంలోని నేలతలమర్రి గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది పనితీరు పరిశీలించారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుమాంబా, వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, వైసిపి నాయకులు దివాకర్ నాయుడు, నిజాలు రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, రాజారెడ్డి, హనుమంతు రెడ్డి, సహదేవ, జయరాం, తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, రామచంద్ర, కొత్తపేట బాబు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రైతులు ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కోరారు. శనివారం రాఘవేంద్ర నగర్‌లోని ఆర్‌బికెలో వైసిపి నాయకులు, ఎమ్మిగనూర్ ఆర్‌టిసి డిపో ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వై.సీతారామిరెడ్డితో కలిసి షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రకృతి వ్యవసాయదారులకు విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల విలువ చేసే 16 రకాల విత్తనాలను ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 53 మంది రైతులకు విత్తనాలు మంజూరయినట్లు చెప్పారు. సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ కుమార్, అగ్రికల్చర్ అసోసియేషన్ నాయకులు అబ్దుల్, ఎస్సీ కార్పొరేషన్ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్, ఎస్సీ కార్పొరేషన్ సూపరింటెండెంట్ అలీ బాష, ఎఇఒ నరసింహ, నాయకులు జనార్ధన్ రెడ్డి, శివకుమార్, వీరారెడ్డి, జగదీష్ స్వామి, అమిన్ బాష, రామకృష్ణ, బాలరాజు, అబ్రహం, భీమా పాల్గొన్నారు.

రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణ వాసులకు తాగునీటి ఎద్దడి రాకుండా రోజు మార్చి రోజు నీరు సరఫరా అయ్యేలా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం ఎల్‌ఎల్‌సి నుంచి బసాపురం ఎస్ఎస్ ట్యాంకుకు నీటి పంపింగ్ కోసం జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాలువ నుంచి సరఫరా అయ్యే నీరు నేరుగా తాగకుండా వేడి చేసి వాడుకోవాలని తెలిపారు. నీటి సరఫరాకు ముందు క్లోరినేషన్ చేసినప్పటికీ ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాంతులు, విరోచనాలు అయ్యే అవకాశం ఉంటుందని, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ... కాలువలో నీటి ప్రవాహం జోరుగా ఉందని, 40 రోజుల పాటు పంప్ చేస్తే ట్యాంకు నిండుతుందని తెలిపారు. ట్యాంకులో ఇప్పటికి 25 రోజులకు సరిపడా నీరు నిల్వ ఉందన్నారు. తాగునీటి కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎమ్మెల్సీ మధుసూదన్, మున్సిపల్ ఛైర్మన్ శాంత, మార్కెట్ యార్డు ఛైర్మన్ మజార్, వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ సందీప్ రెడ్డి, సురేష్, మాజీ కౌన్సిలర్ చంద్రకాంత్ రెడ్డి, సింహం నాగేంద్ర, నాయకులు నాగరాజు, సన్నీ, చిన్న ఈరన్న, నారాయణ ఉన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్


అంతక్రియలకు తీసుకెళ్తున్న దృశ్యం

అనాథ వృద్ధ మృతదేహానికి 'అనన్ డెడ్ బాడీ నో నేమ్ గ్లోబల్ సర్వీస్ సొసైటీ' ద్వారా శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. పట్టణంలోని జీవనజ్యోతి అనాథాశ్రమంలో ఉంటున్న అనాథ మృతదేహాన్ని వైకుంఠ రథంలో హిందూ శ్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు చేసినట్లు కాటికాపరి, గుంతలు తీసే బేగరుల సంఘం ఆదోని టౌన్ అధ్యక్షులు వన్నెల యువరాజ్ తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించడం చాలా సంతోషదాయకమని, పలువురు అభినందించారు.

మెరుగైన వైద్యమందించండి

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

కాన్పు కోసం వచ్చే పేదల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు వారి పని వారు చేసుకునే విధంగా చేయాలని, ప్రతి సమస్యనూ రాద్ధాంతం చేయవద్దని, వైద్యులు మంచి సేవలు అందిస్తున్నారని, వారికి సహకరించాలని మీడియా ప్రతినిధులకు హితవు పలికారు. శనివారం ఆదోనిలోని స్త్రీలు, చిన్నపిల్లల ప్రభుత్వాస్పత్రిలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అధ్యక్షతన ఆస్పత్రి సలహా సంఘం సమావేశం జరిగింది. స్త్రీలు, చిన్నపిల్లల ఆస్పత్రిలో ఉన్న సమస్యలను సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ లేకపోవడంతో జనన, మరణ ధ్రువపత్రాలు జారీ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైద్యులు సూచించారని, డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చినా, కాన్పుల కోసం వచ్చినా వైద్యులు బీపీ ఎక్కువగా ఉందని, రక్తం తక్కువగా ఉందని చెప్పి బయటకు పంపుతున్నారని, పేదలు నష్టపోతున్నారని, మరికొందరు మృత్యువాత పడుతున్నారని మీడియా ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ... ప్రతిదానిని రాద్ధాంతం చేయవద్దని, సమస్యలు ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం వైద్యులు బాగా పని చేస్తున్నారని, వారికి సహకరించాలని కోరారు. ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆస్పత్రులను ఆకస్మిక తనిఖీలు చేయడం వల్ల వైద్యులు మంచి సేవలు అందిస్తున్నారని, రోగులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాన్పు కోసం వచ్చే వారి పరిస్థితి సీరియస్‌గా ఉంటేనే కర్నూలుకు పంపిస్తున్నామని, కర్నూలుకు వెళ్లడానికి అంబులెన్స్ కూడా ఉచితంగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రోజూ ఆస్పత్రిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని, రోజూ ఒపి ఉదయం 9 నుంచి 1 గంట వరకు ఉంటుందని తెలిపారు. తర్వాత వైద్యులందరూ ఆస్పత్రిలోనే అందుబాటులో ఉంటారని, ఈ విషయాన్ని వైద్యులు కూడా కచ్చితంగా పాటించాలని చెప్పారు. లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదోని నియోజవర్గంలో మెడికల్ కళాశాలను నిర్మిస్తున్నారని, త్వరలోనే డిఎంఇ వ్యవస్థ ఇక్కడే ఉంటుందని తెలిపారు. అన్ని రకాల వైద్య సేవలు అందుతాయని, కొత్తగా నిర్మించిన ఆస్పత్రి భవనాలను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. రోగులకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మార్కెట్ యార్డు ఛైర్మన్ మజార్ అహ్మద్, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఎంపిడిఒ గీతావాణి, ఆస్పత్రి సూపరింటెండెంట్ మాధవి లత, సలహా సంఘం సభ్యులు జిలేఖాబీ, నాయకులు కల్పవల్లి పాల్గొన్నారు.


పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్

'చలో తిరుపతి'ని జయప్రదం చేయండి

- యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ

ప్రజాశక్తి-ఆలూరు

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎపి స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 7న నిర్వహించే 'చలో తిరుపతి' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు హెచ్.సత్యనారాయణ కోరారు. శనివారం ఆలూరు డిఎఇ కార్యాలయం ముందు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యోగ కార్మికులకు 45 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి ఇవ్వాలని కోరారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. గ్రేడ్-2 జెఎల్‌ఎంలను రెగ్యులర్ చేయాలని, పాదయాత్రలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చాలని కోరారు. నాగేంద్రప్ప, కాశప్ప, బసవన్న గౌడ్, కెఎన్.బాబు, గని, గోపాల్, నాగరాజు, బషీర్ పాల్గొన్నారు. **ఆదోని** విద్యుత్ భవనం ముందు గోడపత్రికను విడుదల చేశారు. కమిటీ నాయకులు మల్లికార్జున, డివిజన్ కార్యదర్శి పవన్, పోల్ టు పోల్ రమేష్, సతీష్ ఉన్నారు.

ఆయకట్టు భూములకు నీరందించాలి

- సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ఎల్‌ఎల్‌సి కింద చివరి ఆయకట్టు భూములకు సాగునీరందించాలని సిపిఎం మండల కార్యదర్శి తిక్కన, రైతుసంఘం జిల్లా నాయకులు పరమేష్ కోరారు. శనివారం తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం, రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అరకొర వర్షాలు, నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేల పరిహారం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎల్‌ఎల్‌సి కింద చివరి ఆయకట్టు భూములకు నీరందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ వీరేంద్ర గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి ఉప్పర ఈరన్న, రంగన్న, లక్ష్మన్న, ఆంజనేయ, భీమన్న, మునెప్ప పాల్గొన్నారు.

'లోవోల్టేజీ సమస్యను పరిష్కరించండి'

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరిలోని లింగాయత్ కాలనీలో దీర్ఘకాలికంగాలో లోవోల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పరిష్కారం చూపాలని జడ్‌పిటిసి విరుపాక్షి కోరారు. శనివారం చిప్పగిరికి వచ్చిన ట్రాన్స్‌కో డిఇతో జడ్‌పిటిసి విరుపాక్షి మాట్లాడారు. లోవోల్టేజీ సమస్యతో లింగాయత్ కాలనీలోని చాలా గృహాల్లో టీవీలు, ఫ్రిడ్జ్‌లు, నీళ్ల మోటార్లు కూడా సరిగా పనిచేయడం లేదన్నారు. కిందిస్థాయి సిబ్బందికి ఎన్ని సార్లు చెప్పినా పెడచెవున పెడుతున్నారని తెలిపారు. స్వయంగా వచ్చి చూస్తున్నందుకు వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపి అదనంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ట్రాన్స్‌కో డిఇ మాట్లాడుతూ... సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ట్రాన్స్‌కో ఎఇ ఉలిగన్న, రిలయన్స్ కోఆర్డినేటర్ తులసీరామ్, లింగాయత్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

సర్వేలో రైతులు ఉండాలి : వైసిపి

ప్రజాశక్తి - మంత్రాలయం

వివాదాలకు తావు లేకుండా జరిగే సర్వేలో రైతులు ఉండాలని వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి సూచించారు. శనివారం మండలంలోని 52 బసాపురం గ్రామంలో 'మీ భూమి - మా హామీ' సమగ్ర రీసర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు భూములను సర్వే చేయించే సమయంలో దగ్గర ఉండి హద్దులు చూసుకోవాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. మండల సర్వేయర్ అబ్దుల్ వాహీద్, సర్వేయర్లు హరికృష్ణ, శేఖర్ నాయక్ ఉన్నారు.


ఆలూరులో సంచికను ఆవిష్కరిస్తున్న జడ్‌పిటిసి విరుపాక్షి

ప్రజా పక్షపాతి ప్రజాశక్తి పత్రిక : జడ్‌పిటిసి

ప్రజాశక్తి-ఆలూరు

ప్రజాశక్తి పత్రిక ప్రజల పక్షపాతి అని పంచాయతీరాజ్ వింగ్ అండ్ జోనల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి తెలిపారు. శనివారం ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం ప్రత్యేక సంచికను చిప్పగిరిలోని జడ్‌పిటిసి విరుపాక్షి స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 43 వసంతాలు ప్రజల పక్షాన ఉంటూ నిజాలను నిర్భయంగా, నిజాయితీగా రాసి పత్రిక విలువలను పెంచుతూ పత్రికల్లోనే ప్రజాశక్తి ప్రత్యేకంగా చాటుకుందన్నారు. సమాజంలో జరిగే మంచిచెడులను ప్రజలకు తెలియజేసినప్పుడే పత్రిక విలువ పెరుగుతుందని తెలిపారు. వాల్మీకి మండల అధ్యక్షులు లోకనాథ్, వైసిపి నాయకులు చంద్రశేఖర్, హనుమంతు, జ్ఞాన్ బాబు, ప్రజాశక్తి డివిజన్ ఇన్‌ఛార్జీ చంద్రశేఖర్, విలేకరులు కృష్ణ, రవి పాల్గొన్నారు. **ఆస్పరి** సొసైటీ ఛైర్మన్ గోవర్ధన, ఎపిఒ చక్రవర్తి చేతులమీదుగా ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, ప్రజాశక్తి ఆస్పరి విలేకరి మురళీ, వైసిపి నాయకులు తిమ్మప్ప, చిన్నారెడ్డి, లక్ష్మన్న, శివ, శివారెడ్డి, విఆర్ఒ మాబ్ సుభాన్ పాల్గొన్నారు.


ఆస్పరిలో సంచికను ఆవిష్కరిస్తున్న గోవర్ధన, నాయకులు

భక్తులకు బోరు నీరు.. అధికారులకు ఫిల్టర్ నీరు

- ఫిల్టర్ యంత్రానికి మరమ్మతులు చేయించని అధికారులు...!

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రానికి రూ.కోట్లలో ఆదాయమున్నా భక్తులకు మాత్రం తాగునీరు అందించడంలో అధికారులు విఫలమవుతున్నారు. స్వామివారి దర్శనం కోసం దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల నుంచి అనేకమంది భక్తులు వస్తుంటారు. దేవదాయ శాఖాధికారులు భక్తుల విరాళాలతో నిత్యాన్నదాన సత్రం ఏర్పాటు చేశారు. అన్నదాన సత్రంలో నెలరోజుల నుంచి ఫిల్టర్ యంత్రాలు పని చేయకపోవడంతో బోరు నీటినే అందిస్తున్నారు. రూ.కోట్లలో ఆదాయం ఉన్నా కనీసం తాగునీరు కూడా అందకపోవడంతో అధికారులను భక్తులు విమర్శిస్తున్నారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలోని నిత్యాన్నదానం సత్రంలో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన లక్ష్మీ నరసింహ స్వామి రైస్ మిల్ యాజమాన్యం వారు ఉరుకుందయ్య శెట్టి అనే భక్తుడు శుద్ధజలాలు అందించడానికి ఫిల్టర్ యంత్రాన్ని విరాళంగా అందించారు. ఈ యంత్రం గతనెల రోజుల నుంచి పని చేయకపోవడంతో భక్తులకు బోరునీరే శరణ్యమైంది. ఇక్కడ ఉన్న అధికారులు మాత్రం ఫిల్టర్ నీరు తాగుతున్నారు. అన్నదాన సత్రంలో మాత్రం భక్తులకు బోరు నీటినే అందిస్తున్నారు. ఇదెక్కడి న్యాయమంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు.


సత్రంలో భోజనం చేస్తున్న భక్తులు

కనీసం తాగునీరు కూడా అందించరా

- భక్తుడు నరసింహ



దేవాలయ అధికారులు కనీసం తాగునీరు కూడా అందించరా అని కోసిగి మండలం వందగల్లు గ్రామానికి చెందిన నరసింహ అనే భక్తుడు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాన సత్రంలో భోజనం బాగుందని, నీరు మాత్రం తాగలేమని పేర్కొన్నారు. దాతలు ఇచ్చిన యంత్రాలను కూడా సరిగ్గా సద్వినియోగం చేసుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. అధికారులు పుణ్యక్షేత్రంలో భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

అధికారులు నిర్లక్ష్యం వీడాలి

- మల్లయ్య



శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం అధికారులు నిర్లక్ష్యం వీడాలని సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య డిమాండ్ చేశారు. రూ.కోట్లలో ఆదాయం ఉన్నా భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. అన్నదాన సత్రంలో నెల రోజుల నుంచి భక్తులకు బోరు నీరందించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శమని తెలిపారు. వెంటనే మరమ్మతులు చేసి తాగునీరు అందించకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.



తల్లి, బిడ్డ ఆరోగ్యానికి సంపూర్ణ పోషణ

- ఎంపిపి హేమలత మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తోందని ఎంపిపి జూటూరు హేమలత మారయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన తెలిపారు. శనివారం మండల కార్యాలయంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను ఎంపిపి జూటూరు హేమలత మారయ్య చేతులమీదుగా అందజేశారు. తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎంపిపి మాట్లాడారు. బాలింతలు, గర్భిణులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఈ పోషణ కిట్లను పంపిణీ చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ కానుకలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలోనూ బాలింతలు, గర్భిణులు అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార కిట్లను తీసుకోవాలన్నారు. ముఖ్యఅతిథులుగా ఎంపిడిఒ సివి.కొండయ్య, ఎంఇఒ సావిత్రమ్మ హాజరయ్యారు. అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రత పాటించాలి'

ప్రజాశక్తి - కోసిగి

పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కందుకూరు కాంప్లెక్స్ సిఆర్‌పి జి.యోహాను తెలిపారు. శనివారం ఎంఇఒ-1 మైనుద్దీన్, ఎంఇఒ-2 నాగేశప్ప ఆదేశాల మేరకు మండలంలోని దేవరబెట్ట, తుమ్మిగనూరు, సాతనూరు, ఎస్.కొట్టాల, సజ్జలగూడెం మండల పరిషత్ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాల ఆవరణలో తరగతి, వంట గదులు, మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పాఠశాల ఆవరణంలో విష పురుగులు చేరే ప్రమాదం ఉందన్నారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, అరుణ్ కుమార్, అంజమ్ బేగం, సుబ్రమణ్యం, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మైనారిటీ ఛైర్మన్ ఖాజాకు సన్మానం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఇటీవల ఎమ్మిగనూరు తాలూకా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఛైర్మన్‌గా ఎన్నికైన సిరాలదొడ్డి ఖాజాను ఫర్టిలైజర్ అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యారెడ్డి, మహేంద్రబాబు, చంద్రశేఖర్ రెడ్డి, మహేష్, గౌడ్, చంద్ర, వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. శనివారం పట్టణంలోని రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక భాగంలో ఫ్రెండ్స్ ఆగ్రో ఫర్టిలైజర్స్ డిస్ట్రిబ్యూటర్ ప్రాంతంలో ఖాజాకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. దుకాణ యజమానులు మానసమల్లి, వీరస్వామి, బద్రి, మధు, మంజునాథ్ మల్లి, వీరారెడ్డి, గోపాల్, లింగన్న, ఈరన్న, ఇక్బాల్, వలీ, హనుమంతు, గజేంద్ర పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

- వైసిపి యువనేత గిరి

ప్రజాశక్తి - హొళగుంద

ప్రతి ఉద్యోగి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని వైసిపి యువనేత ఎస్‌కె.గిరి తెలిపారు. శనివారం మండలంలోని ఎల్లార్తి గ్రామ సచివాలయంలో సర్పంచి కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో సచివాలయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను పెండింగ్ పెట్టుకూడదని తెలిపారు. సచివాలయానికి వచ్చిన ప్రజలను ప్రేమగా పలకరించాలని, విధి నిర్వహణకు మించిన దేశ సేవ లేదని చెప్పారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అన్ని పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి షాపి, విఆర్ఒ ప్రహ్లాద, ఎంఎల్‌హెచ్‌పి నిరాజ్, అంగన్వాడీ టీచర్ ఇందిర, విశాలాక్షి, ఎఒఎ శేషాద్రి పాల్గొన్నారు.

పెరటి కోళ్లను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- దేవనకొండ

ప్రభుత్వం అందిస్తున్న పెరటి కోళ్లను లబ్ధిదారుల సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున తెలిపారు. శనివారం వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయ ఆవరణలో ఎఒ సురేష్ బాబు, ఎపిఎం రమేష్ ఆధ్వర్యంలో మండలంలో 100 యూనిట్లు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఒక యూనిట్ ధర రూ.3,250 ఉంటుందని, ఇందులో 8 కోడి పెట్టెలు, 3 పుంజులు ఉంటాయని తెలిపారు. హెచ్‌డిసిసి నరసన్న, జిసిసిలు మధు, స్వామన్న, అకౌంటెంట్ శివ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT ADONI
I.A No. 666 OF 2023
IN
O.S No 275 OF 2014

BETWEEN:
1.M.Narayanammma died by LRs. Plaintiff/Petitioners
AND
M.Naganjineyulu. ...Defendants/Respondents

NOTICE

To
Proposed Plaintiff No 8. Mrs Ramanjineyamma D/o Late M Narayana and M Narayanamma, aged about 50 years, Hindu, Cultivator, resident of House No. 3-13, Post Office Street, Tuggali Post, Tugalli, Kurnool District, A.P.

Proposed Plaintiff No 9. Mrs Nagarathanamma D/o Late M Narayana and M Narayanamma, aged about 48 years, Hindu, Cultivator, resident of House No. 3-13, Post Office Street, Tuggali Post, Tugalli, Kurnool District, A.P.

WHEREAS the above named Petitioners have made an application for Adding No.1 and 2 as Plaintiffs No. 8 and 9 in the above suit. As such you are hereby required to appear before this Hon'ble Court in person or by a pleader duly instructed on the 07th day of August 2023 at 10-30 O' clock to show cause of against the said Application, failing which the said Application will be heard and determined exparte.

Advocate for the Proposed Plaintiffs
(Alhaj A Mansoor Ahmed)

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT ADONI
I.A NO.264/2022 IN O.S.No. 105/2014

BETWEEN :
Boya Ramaraju ... Petitioner
AND
Boya Chinna Narayana and others .... Respondents

NOTICE

To,
1. Boya Lakshmi D/o. Late. Boya Chinna Narayana (R-7)
2. Boya Giddamma D/o. Late. Boya Chinna Narayana (R-8)
3. Boya Siddamma D/o Boya Srinivasulu (R-10)
4. Boya Rajamma D/o Boya Srinivasulu (R-11)
5. Boya Shambhavi D/o Boya Srinivasulu (R-12)
6. Boya Shanthamma D/o Boya Srinivasulu (R-13)
7. Boya Veereshamma D/o Boya Veereupakshi (R-18) All are resident of Bellekal Village, Adoni Taluk.
8. Boya Lingamma, D/o Boya Pedda Narayana, R/o Badenehal Village, kowthalam (m),. (R-22)

Whereas the above named petitioner has filed the above application in the suit against You. The Hon'ble Court was pleased to permit the petitioner to serve the summons to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 16/08/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh BE, LL.B
Advocate for Petitioner
Adoni.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT ADONI
I.A NO.605/2022 IN O.S.No. 105/2014

BETWEEN :
Boya Ramaraju ... Petitioner
AND
Boya Chinna Narayana and others .... Respondents

NOTICE

To,
1. Boya Lakshmi D/o. Late. Boya Chinna Narayana (R-7)
2. Boya Giddamma D/o. Late. Boya Chinna Narayana (R-8)
3. Boya Siddamma D/o Boya Srinivasulu (R-10)
4. Boya Rajamma D/o Boya Srinivasulu (R-11)
5. Boya Shambhavi D/o Boya Srinivasulu (R-12)
6. Boya Shanthamma D/o Boya Srinivasulu (R-13)
7. Boya Veereshamma D/o Boya Veereupakshi (R-18) All are resident of Bellekal Village, Adoni Taluk.
8. Boya Lingamma, D/o Boya Pedda Narayana, R/o Badenehal Village, kowthalam (m),. (R-22)

Whereas the above named petitioner has filed the above application in the suit against You. The Hon'ble Court was pleased to permit the petitioner to serve the summons to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 16/08/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh BE, LL.B
Advocate for Petitioner
Adoni.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT ADONI
I.A. 570 / 2022 IN O.S No. 16 / 2016

BETWEEN :
Butta Krishna Murthy ... Plaintiff
AND
Golla Chinna Venkatappa and others .... Defendants

NOTICE

To.
1)Golla Lakshmi W/o Late Golla Nalla Reddy. (R-5)
2)Golla Madhusudhan S/O Late Golla Nalla Reddy, Minor (R-6)
3)Golla Amrutha D/O Late Golla Nalla Reddy, Minor, (R-7) All are resident of ward No.3, Nagarur Village, Aspari Mandal

Whereas the above named petitioner has filed the above application in the suit against You. The Hon'ble Court was pleased to permit the petitioner to serve the summons to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 16/08/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh BE, LL.B
Advocate for Petitioner
Adoni.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE ADONI
I.A. 569 / 2022 IN O.S No. 16 / 2016

BETWEEN :
Boya Ramaraju ... Petitioner
AND
Boya Chinna Narayana and others .... Respondents

NOTICE

To.
1)Golla Lakshmi W/o Late Golla Nalla Reddy. (R-5)
2)Golla Madhusudhan S/O Late Golla Nalla Reddy, Minor (R-6)
3)Golla Amrutha D/O Late Golla Nalla Reddy, Minor, (R-7) All are resident of ward No.3, Nagarur Village, Aspari Mandal

Whereas the above named petitioner has filed the above application in the suit against You. The Hon'ble Court was pleased to permit the petitioner to serve the summons to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 16/08/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh BE, LL.B
Advocate for Petitioner
Adoni.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE ADONI
I.A. 515 / 2022 IN O.S No. 16 / 2016

BETWEEN :
Boya Ramaraju ... Petitioner
AND
Boya Chinna Narayana and others .... Respondents

NOTICE

To.
1)Golla Lakshmi W/o Late Golla Nalla Reddy. (R-5)
2)Golla Madhusudhan S/O Late Golla Nalla Reddy, Minor (R-6)
3)Golla Amrutha D/O Late Golla Nalla Reddy, Minor, (R-7) All are resident of ward No.3, Nagarur Village, Aspari Mandal

Whereas the above named petitioner has filed the above application in the suit against You. The Hon'ble Court was pleased to permit the petitioner to serve the summons to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 16/08/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh BE, LL.B
Advocate for Petitioner
Adoni.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT ADONI
I.A NO.604/2022 IN O.S.No. 105/2014

BETWEEN :
Boya Ramaraju ... Petitioner
AND
Boya Chinna Narayana and others .... Respondents

NOTICE

To,
1. Boya Lakshmi D/o. Late. Boya Chinna Narayana (R-7)
2. Boya Giddamma D/o. Late. Boya Chinna Narayana (R-8)
3. Boya Siddamma D/o Boya Srinivasulu (R-10)
4. Boya Rajamma D/o Boya Srinivasulu (R-11)
5. Boya Shambhavi D/o Boya Srinivasulu (R-12)
6. Boya Shanthamma D/o Boya Srinivasulu (R-13)
7. Boya Veereshamma D/o Boya Veereupakshi (R-18) All are resident of Bellekal Village, Adoni Taluk.
8. Boya Lingamma, D/o Boya Pedda Narayana, R/o Badenehal Village, kowthalam (m),. (R-22)

Whereas the above named petitioner has filed the above application in the suit against You. The Hon'ble Court was pleased to permit the petitioner to serve the summons to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 16/08/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh BE, LL.B
Advocate for Petitioner
Adoni.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT ADONI
I.A NO.265/2022 IN O.S.No. 105/2014

BETWEEN :
Boya Ramaraju ... Petitioner
AND
Boya Chinna Narayana and others .... Respondents

NOTICE

To,
1. Boya Lakshmi D/o. Late. Boya Chinna Narayana (R-7)
2. Boya Giddamma D/o. Late. Boya Chinna Narayana (R-8)
3. Boya Siddamma D/o Boya Srinivasulu (R-10)
4. Boya Rajamma D/o Boya Srinivasulu (R-11)
5. Boya Shambhavi D/o Boya Srinivasulu (R-12)
6. Boya Shanthamma D/o Boya Srinivasulu (R-13)
7. Boya Veereshamma D/o Boya Veereupakshi (R-18) All are resident of Bellekal Village, Adoni Taluk.
8. Boya Lingamma, D/o Boya Pedda Narayana, R/o Badenehal Village, kowthalam (m),. (R-22)

Whereas the above named petitioner has filed the above application in the suit against You. The Hon'ble Court was pleased to permit the petitioner to serve the summons to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 16/08/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh BE, LL.B
Advocate for Petitioner
Adoni.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT ADONI
I.A NO.266/2022 IN O.S.No. 105/2014

BETWEEN :
Boya Ramaraju ... Petitioner
AND
Boya Chinna Narayana and others .... Respondents

NOTICE

To,
1. Boya Lakshmi D/o. Late. Boya Chinna Narayana (R-7)
2. Boya Giddamma D/o. Late. Boya Chinna Narayana (R-8)
3. Boya Siddamma D/o Boya Srinivasulu (R-10)
4. Boya Rajamma D/o Boya Srinivasulu (R-11)
5. Boya Shambhavi D/o Boya Srinivasulu (R-12)
6. Boya Shanthamma D/o Boya Srinivasulu (R-13)
7. Boya Veereshamma D/o Boya Veereupakshi (R-18) All are resident of Bellekal Village, Adoni Taluk.
8. Boya Lingamma, D/o Boya Pedda Narayana, R/o Badenehal Village, kowthalam (m),. (R-22)

Whereas the above named petitioner has filed the above application in the suit against You. The Hon'ble Court was pleased to permit the petitioner to serve the summons to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 16/08/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh BE, LL.B
Advocate for Petitioner
Adoni.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT ADONI
I.A NO.267/2022 IN O.S.No. 105/2014

BETWEEN :
Boya Ramaraju ... Petitioner
AND
Boya Chinna Narayana and others .... Respondents


NOTICE

To,
1. Boya Lakshmi D/o. Late. Boya Chinna Narayana (R-7)
2. Boya Giddamma D/o. Late. Boya Chinna Narayana (R-8)
3. Boya Siddamma D/o Boya Srinivasulu (R-10)
4. Boya Rajamma D/o Boya Srinivasulu (R-11)
5. Boya Shambhavi D/o Boya Srinivasulu (R-12)
6. Boya Shanthamma D/o Boya Srinivasulu (R-13)
7. Boya Veereshamma D/o Boya Veereupakshi (R-18) All are resident of Bellekal Village, Adoni Taluk.
8. Boya Lingamma, D/o Boya Pedda Narayana, R/o Badenehal Village, kowthalam (m),. (R-22)

Whereas the above named petitioner has filed the above application in the suit against You. The Hon'ble Court was pleased to permit the petitioner to serve the summons to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 16/08/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh BE, LL.B
Advocate for Petitioner
Adoni.

ప్రజాశక్తి
ఆదివారం 06 ఆగస్టు 2023 5
నంద్యాల



మహిళలపై హింస ఆపాలి

- మణిపూర్ ఘటనపై ప్రధాని, హోంమంత్రి రాజీనామా చేయాలి
- హింసపై మహిళల పోరు యాత్రలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

దేశంలో మహిళలపై జరుగుతున్న హింసను తక్షణమే ఆపాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన నిందుతులపై చర్యలు తీసుకోలేని కేంద్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని దేశ ప్రజలందరూ భావిస్తున్నారని అన్నారు. హింసపై మహిళల పోరు యాత్ర పేరుతో జులై 28 నుండి ఆగస్టు 8 వరకు ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర యాత్ర శనివారం నంద్యాలకు చేరుకుంది. ఈ సందర్భంగా గాంధీ చౌక్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. మహిళలపై రోజు రోజుకు అనేక రూపాల్లో హింస పెరిగిపోతుందని తెలిపారు. మణిపూర్ ఘటనలో నిందితులను శిక్షించడంలో ప్రధాని నరేంద్ర మోడీ, హోంశాఖ మంత్రి ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నేరం రుజువు కాకుండా జడ్జిని చంపిన వ్యక్తి కేంద్ర హోమంత్రిగా ఉండటం దురదృష్టకరమన్నారు. అత్రాస్, కత్వ, గుజరాత్, ఉద్ధవ్ వంటి ప్రాంతాల్లో మహిళలపై అఘాయిత్యాలు చేసిన నిందితులకు రక్షణ ఇస్తున్న బిజెపి ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదన్నారు. ఇది కేవలం ప్రజా చైతన్యంతోనే సాధ్యమౌతుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కూడా వైసిపి ప్రభుత్వం బిజెపి అడుగు జాడల్లో నడుస్తుందన్నారు. దేశంలో బతకాలంటే ఆర్ఎస్ఎస్, బిజెపిలను ప్రజా చైతన్యంతో పారద్రోలాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర కోశాధికారి సావిత్రి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలన్నారు. జిల్లా అధ్యక్షురాలు టి.నిర్మల మాట్లాడుతూ హింస లేని సమాజ నిర్మిద్దాం పేరుతో మహిళా సంఘం ఆధ్వర్యంలో బస్సు యాత్ర ప్రారంభం అయిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల మహిళల్లో చైతన్యం నింపుతూ హిందూపూరం నుండి బయలుదేరిన జాతా నంద్యాలకు చేరుకుందన్నారు. దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టే మహిళా క్రీడాకారులపై బిజెపి ఎంపీ లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని చెప్పినా సస్పెండ్ చేయకపోవడం శోచనీయమన్నారు. అంతకు ముందు మహిళా కళాకారులూ చేపట్టిన సాంస్కృతిక చైతన్య కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఐద్వా సీనియర్ నాయకురాలు సత్యనారాయణమ్మ, నాయకురాలు కృష్ణవేణి, డోన్ నాయకురాలు షమీమ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

మహానంది : మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని నాలుగు రోడ్ల కూడలిలో హింసపై మహిళల పోరుయాత్రలో భాగంగా రాష్ట్రజాతా మహిళా కళాకారులతో ఆటపాటలతో చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, రాష్ట్ర ట్రెజరర్ సావిత్రమ్మ మాట్లాడారు. గ్రామీణ స్థాయి నుంచి మహిళల్లో చైతన్యం కలిగించేందుకు కళారూపాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 8న విజయవాడలోని జింఖానా గ్రౌండ్లో జరిగే భారీ బహిరంగ సభలో జిల్లాలోని మహిళలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామ చంద్రుడు, వ్యకాసం మండల నాయకులు కోటకొండ భాష, అమృత, కృష్ణవేణి, సరస్వతి, ఫాతిమా, మద్దిలేటి, నాగార్జున, సౌరవ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


మహిళలను చైతన్య పరుస్తూ నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారిణులు

19వ ఉప కాలవలో పెరిగిన ముళ్ళ పొదలు, చెట్లు


అధ్వానంగా 19వ బ్లాక్ ఛానల్

- కోతకు గురవుతున్న కరకట్టలు
- సాగు నీరు పారకంపై ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - రుద్రవరం

తెలుగు గంగ ప్రధాన కాలవ నుండి దిగువకు నీరు అందించే 19వ బ్లాక్ ఛానల్ అధ్వానంగా తయారైంది. కాలువ వెంట పలు ప్రాంతాలలో కరకట్టలు కోత గురయ్యాయి. బ్లాక్ ఛానల్ నుండి పిల్ల కాలువలకు వెళ్లే ప్రదేశాలలో స్లూయిజులు (సిమెంట్ గోడలు) కుంగి దెబ్బతిన్నాయి. దీంతో దిగువకు సాగునీరు అందేది ఎలా అని రైతుల్లో ఆందోళన నెలకొంది. తెలుగు గంగ అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా తయారవుతుంది. మండల పరిధిలోని అప్పనపల్లె గ్రామ సమీపంలో గల తెలుగు గంగ ప్రధాన కాలం నుండి 19వ బ్లాక్ ఛానల్ ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉంది. అయితే బ్లాక్ ఛానల్ అధ్వానంగా మారింది. కాలువ వెంట పలు ప్రాంతాలలో కరకట్టలు కోతకు గురయ్యాయి. పిల్ల కాలువలకు సాగునీరు వదిలే ప్రదేశాలలో ఏర్పాటు చేసిన స్లూయిజులు (సిమెంటు గోడలు) కుంగి దెబ్బతిన్నాయి. ఇలా అధ్వానంగా తయారైన కాలువకు సాగునీరు విడుదల చేస్తే కరకట్టలు తెగి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం నెలకొంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువ దెబ్బతిని అధ్వానంగా తయారవడంతో దిగువన పంటలు సాగు చేసుకునే రైతులు సాగునీరు అందుతుందో లేదోనని ఆందోళనకు గురవుతున్నారు. 19వ బ్లాక్ ఛానల్ పిల్ల కాలువలు అద్వానంగా ఉన్నాయని రైతులు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సమస్యను సంబంధిత అధికారులకు సూచించారు. దీంతో గంగ అధికారులు కాల్వ వెంట పర్యవేక్షించి వెళ్ళారే తప్పా మరమ్మతు పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని రైతులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చివరి వరకు సాగునీరు అందేలా కాలువ మరమ్మతులు చేపట్టాలని పలువు రైతులు కోరుతున్నారు.

శ్రీశైలంలో పెరుగుతున్న నీటిమట్టం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతూ శనివారం సాయంత్రం 6 గంటలకు 106.4176 టీఎంసీలకు చేరింది. ఎగువ ప్రాంతాల నుండి నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టిన కుడి గట్టు జల విద్యుత్తు కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేయక పోవడం వలన నీటి నిలువ సామర్థ్యం పెరుగుతోంది. ఎగువ జూరాల నుండి విద్యుత్ ఉత్పాదనతో మాత్రమే 36,302 క్యూస్సెక్కుల నీరు వచ్చి చేరుతున్నాయి. అదే సమ యానికి జలాశయ నీటిమట్టం 860.2 0 అడుగులకు చేరింది. తెలంగాణ పరిధిలో ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో గడచిన 24 గంటలలో 11,7 71 క్యూసెక్కుల నీటితో 5.93 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేశారు.

సాగుతున్న మహా పాదయాత్ర

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

జిల్లా నుంచి ఎందరో రాజకీయంగా అత్యున్నతమైన ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులుగా ఎన్నో పదవులు పొందారు. అయినా కర్నూలు జిల్లా అభివృద్ధికి చేసింది శూన్యం. జిల్లాలో ఒక్క పరిశ్రమ లేదు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు లేవు. విద్య, వైద్యంలో జిల్లా వెనకబాటుతనంలో ఉంది. సహజ వనరులు ఎన్ని ఉన్నా పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధిలో జిల్లా అట్టడుగున ఉంది. పాలకులకు పదవులు తప్ప జిల్లా అభివృద్ధి ఏ మాత్రం పట్టలేదు. నిద్ర నటిస్తున్న పాలకులను తట్టి లేపి, సాగునీటిలో న్యాయమైన వాటా రాబట్టు కునేందుకు, జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో పోరుబాట చేపట్టారు. మహా పాదయాత్ర పేరుతో ఆదోని నుంచి కర్నూలు వరకూ పాదయాత్ర చేపట్టారు. బుధవారం ఆదోనిలో ప్రారంభమైన పాదయాత్ర తొలిరోజు బనవాసి ఫారం వరకు సాగింది. రెండో రోజు గొనేగండ్ల వరకు, మూడో రోజు కోడుమూరు వరకు, నాలుగో రోజు నాగలాపురం వరకు సాగింది. జిల్లా సమగ్ర అభివృద్ధికి చేస్తున్న మహా పాదయాత్ర ఉద్దేశాన్ని ప్రజలకు వివరిస్తూ నాయకులు ముందుకు సాగుతున్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని, జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కర్నూలు జిజిహెచ్‌ను ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని, జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. 7న జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నాతో మహా పాదయాత్ర ముగియనుంది. ఈ మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు కోరారు.

ప్రాజెక్టులకు వరద

జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టుతో పాటు కర్ణాటకలోని తుంగభద్ర ప్రాజెక్టులకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల నుండి శ్రీశైలం జలాశయానికి వరద నీరు వచ్చి చేరుతున్నాయి. ఎగువ కర్ణాటకలో కురిసిన వర్షానికి తుంగభద్ర జలాశయానికి వరద నీరు వచ్చి చేరుతోంది.

అవీ..ఇవీ..అన్నీ..

మహిళలపై హింసకు వ్యతిరేకంగా ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన పోరుయాత్ర జిల్లాలో సాగింది. ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఎం ఉద్యమ నిర్మాత టి.షడ్రక్ మూడో వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పలు ప్రాంతాల్లో నివాళుర్పించారు.



ఫ్రూట్ మార్కెట్లో అగ్ని ప్రమాదం

- రెండుకార్లు, ఆటో, తోపుడు బండ్లు దగ్ధం - పరిశీలించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల గాంధీ చౌక్ ప్రాంతంలోని ఫ్రూట్ మార్కెట్ శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఫ్రూట్స్, సమీపంలో ఉన్న రెండు కార్లు, ఆటో, తోపుడు బండ్లు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, ఫైర్ ఆఫీసర్ యోగేశ్వరెడ్డి మంటలను ఆర్పేందుకు చర్యలు చేపట్టారు. ప్రమాద కారణాలను తెలియాల్సి ఉంది. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాసా, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, స్థానిక కౌన్సిలర్ అబ్దుల్ సమ్మద్‌లు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఘటన వివరాలను ఎమ్మెల్యే ఆరాతీశారు. ఫ్రూట్ మార్కెట్ ప్రాంతంలో వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, అలాగే మార్కెట్లో సీసీ రోడ్లు వేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీనిచ్చారు.


ఫ్రూట్ మార్కెట్ ను పరిశీలిస్తున్న స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ తదితరులు


చిన్నారితో మొక్కలు నాటిస్తున్న ప్రిన్సిపల్ మాధవీలత

బాల అకాడమీలో ముందస్తు స్నేహితుల దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్లో ముందస్తుగా స్నేహితుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. స్నేహానికి ఎల్లలంటూ ఏమీ లేవన్నారు. ఎవరికైనా గొప్ప స్నేహితులు ఉంటే అంతకుమించిన ఆస్తి మరొకటి లేదన్నారు. అమ్మానాన్నల తర్వాత అంతటి ఆత్మీయతను పంచే పదం స్నేహమే అన్నారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతి - కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని ఆర్.నాగులవరం గ్రామంలో చౌదరదిన్నె నరసింహులు అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలిసిన ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, సర్పంచి గంధం సావిత్రమ్మలు నరసింహులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమితం మృతుడి భార్య రవణమ్మకు రూ.5 వేలు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో గ్రామ ఉప సర్పంచ్ సింహం, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.


మహిళకు రూ 5 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్న ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి తదితరులు

మణిపూర్ ఘటన దేశానికే తలవంపు

- మహిళలపై నేరాల నివారణకు కమిషన్ వేయాలి : ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా వీధుల్లో ఊరేగించడం దేశానికే తలవంపులని, దేశ ప్రధాని మోడీ సిగ్గుపడుతున్నానని చెప్పడం ఆయన బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి విమర్శించారు. హింసపై మహిళా పోరు యాత్రలో భాగంగా శనివారం నంద్యాలకు వచ్చిన సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి.నిర్మల, రాష్ట్ర కోశాధికారి సావిత్రితో కలిసి రమాదేవి మీడియాతో మాట్లాడారు. ప్రధాని సిగ్గు పడటం కాదు ఆ ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రేక్షక పాత్ర పోషించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను తొలగించాలని, ఆ రాష్ట్ర సిఎంను భర్తరఫ్ చేయాలన్నారు. మణిపూర్ వెళ్లి వచ్చిన హోంశాఖ మంత్రి అమిత్ షా ఇందుకు బాధ్యత వహించాలన్నారు. కుకీ మహిళలకు న్యాయం చేయలేకపోతే ప్రధాని, హోంశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేసి గద్దె దిగాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరగడానికి ప్రధాన ముద్దాయి బిజెపినే అన్నారు. నిందుతులకు మద్దతుగా బిజెపి ప్రభుత్వం నిలుస్తుందని విమర్శించారు. రాష్టంలో వైసిపి ప్రభుత్వం బిజెపి అడుగు జాడల్లో నడుస్తుందని అన్నారు. వైసిపి ఎంపీలు మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని నిలబెట్టేందుకు ఊతకర్రలవుతున్నారని విమర్శించారు. రాష్టంలో మద్యం, మత్తు పదార్థాలు విచ్చలవిడిగా పెరిగిపోవడంతో మహిళలపై ఇంటింటా వేధింపులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. అఘాయిత్యాలపై సిఎం జగన్ మోహన్ రెడ్డి నోరు మెదపకపోవడం దారుణమన్నారు. నేరస్థులను శిక్షించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న నేరాల నివారణకు ప్రభుత్వం తక్షణమే కమిషన్ వేసి, అన్ని రాజకీయ పక్షాలను, మహిళా సంఘాలను భాగస్వాములను చేసి కార్యాచరణకు పూనుకోవాలని కోరారు.

ప్రాజెక్టులను పట్టించుకోని పాలకులు

- వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చింది : గౌరు చరిత

ప్రజాశక్తి - పాణ్యం

సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోని వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపే సమయం ఆసన్నమయిందని టిడిపి పాణ్యం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌరు చరిత అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా శనివారం గోరుకల్లు జలాశయాన్ని టిడిపి పాణ్యం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌరు చరిత, గౌరు వెంకట రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడానికి తప్ప జలాశయాల నిర్వహణ గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. గోరుకల్లు కరకట్ట కుంగినా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి తీరా వర్షకాలం ప్రారంభం అయిన తరువాత పనులు మొదలు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. పునరావాసం కల్పించడంలో శ్రద్ధ లేదని అన్నారు. మండలంలోని కొత్త చెరువు, కొలామాకుల బుగ్గ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నీరు లేకుండా పోతున్నాయని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గాలేరు నగరి నుండి సాగు నీరు అందేలా చేసి నర్సరీ రైతులను ఆదుకుంటామని చెప్పారు. ప్రాజెక్ట్‌ల సందర్శనకు చంద్రబాబు వస్తున్నారని అప్పటికప్పుడు పనులు మసిపూసి మారేడు కాయల చేశారని ప్రభుత్వాన్ని విమర్శించారు. త్వరలోనే ఈ ప్రభుత్వం ఇంటిబాట పట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు జయరామి రెడ్డి, రమణ మూర్తి, లాయర్ బాబు, రంగ రమేష్, ఇప్ప సుధాకర్, ఖాదర్, రవి, వెంకటేశ్వర్లు, సురేష్, రాంపుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కుంగిన కట్టను పరిశీలిస్తున్న గౌరు చరిత

జాతీయ స్థాయిలో నంద్యాల పేరు నిలపాలి

- ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిశోర్‌రెడ్డి
- ఘనంగా వెలాసిటీ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడకలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విద్యార్థులు ఉన్నతంగా రాణించి నంద్యాల పేరును జాతీయ స్థాయిలో నిలపాలని ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిశోర్‌రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని వెలాసిటీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కళాశాల స్థాపించిన అనతి (రెండు సంవత్సరాల) కాలంలోనే ఇంటర్ ఫలితాలలో జిల్లాలో ఉత్తమ స్థాయిలో నిలవడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ శ్రీనివాసరావును అభినందించారు. విద్య వల్ల సమాజంలో మార్పు తీసుకురావచ్చని, భవిష్యత్తును మార్చుకోవచ్చన్నారు. జిల్లాలో ఉన్నతంగా ఉన్న కళాశాలల్లో వెలాసిటీ ముందుందన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాస రావు మాట్లాడుతూ కళాశాల ప్రారంభించిన సంవత్సరానికే నంద్యాలకే తలమానికంగా అడ్మిషన్లు రావడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం ఆర్ఐఒ గురువయ్యాశెట్టి మాట్లాడుతూ వెలాసిటీ విద్యార్థులు రానున్న కాలంలో మరిన్ని రికార్డులు నమోదు చేయాలని ఆకాంక్షించారు. నాణ్యమైన అధ్యాపక బృందంతో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న కళాశాల యాజమాన్యం కృషి మరువలేనిదన్నారు. అనంతరం కళాశాల విద్యార్థినీ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ హెడ్ మాధవీలత, ఆర్ఎఆర్ఎస్ ఏడీ డాక్టర్ వెంకటేశ్వర్లు, మహానంది చైర్మన్ మహేశ్వరరెడ్డి, వార్డు వైసీపీ ఇంచార్జ్ సోమశేఖర్‌రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటో అందజేస్తున్న ఎమ్మెల్యే


కేక్ కట్ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఘనంగా టిజి భరత్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - బనగానపల్లె : టిడిపి కర్నూల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఆర్యవైశ్య సంఘం నాయకులు టిజి భరత్ పుట్టిన రోజు వేడుకలను ఆర్యవైశ్య సంఘం నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో టంగుటూరి శీనయ్య కార్యాలయంలో టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ టిజీ భరత్ ఆర్యవైశ్యులకు అందుబాటులో ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ మాజీ అధ్యక్షులు శివచంద్రయ్య, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కాసుల జంగం శెట్టి, నాయకులు సుబ్రహ్మణ్యం, బండారు ప్రకాష్, వంకదార ప్రసాద్, టిడిపి నాయకులు తపాలా దస్తగిరి, కామేష్, మంగంపేట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలోని పెండేకంటి నగర్‌లో నివాసముంటున్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ పోతురు శ్రీనివాసులు (40) అప్పుల బాధ తాళలేక ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రామిరెడ్డి శనివారం తెలిపారు. వివరాలు.. కర్నూల్ పట్టణానికి చెందిన పోతురు శ్రీనివాసులు జూన్‌లో విజయవాడ టౌన్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుండి బనగానపల్లె బ్యాంకుకు ట్రాన్సర్ అయ్యారు. అప్పటి నుండి పెండేకంటి నగర్‌లో నివాసం ఉంటున్నారు. పోతురు శ్రీనివాసులు వివిధ బ్యాంకులలో పర్సనల్ లోను, క్రెడిట్ కార్డు లోను, గోల్డ్ లోన్ తీసుకున్నారు. అప్పుల బాధ భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య పోతురు అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఫొటో స్టూడియో యజమాని మృతి

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరంలోని మానస ఫొటో స్టూడియో యజమాని ఓబులేసు(42) శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు. వివరాలు.. ఓబులేసు గత 30 సంవత్సరాల నుంచి రుద్రవరంలో మానస ఫోటో స్టూడియో ఏర్పాటు చేసుకుని జీవనం సాగించేవాడు. గ్రామస్తులు, నాయకులు, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.


తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న వీఆర్ఎలు

7 నుండి నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఈనెల 7, 8 తేదీలలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (వీఆర్ఏ) న్యాయమైన సమస్యల పరిష్కారం కై నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేపడుతున్నామని జిల్లా వీఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు బేతంచెర్ల మండలంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలు పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని జిల్లా వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేష్, మండల అధ్యక్షుడు మా బాష ఆధ్వర్యంలో తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేష్ మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ విధానంలో వేతనాలు చెల్లించి, అర్హత గల వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, నాగలక్ష్మి, నాగేంద్ర, బాలయ్య నాగలక్ష్మి, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

'అవకతవకలకు పాల్పడితే చర్యలు'

ప్రజాశక్తి - గడివేముల

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అవకత వకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అంబుడ్స్‌మన్ డా. సురేంద్ర కుమార్ పేర్కొన్నారు. మండలంలోని గడిగరేవుల, దుర్వేసిగ్రామాలలో మామిడి, మునగా తోటలను పరిశీలించి పండ్ల తోట పెంపకం దారులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. రైతులతో ఉపాధి పనులు పొలాలలో ఏ విధంగా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి వేతనదారులతో కలిసి, వారి సమస్యలను తెలుసుకునీ సమస్యలు ఉన్నా తనకు నేరుగా ఫిర్యాదు చేస్తే సత్వర పరిష్కారం చూపిస్తామన్నారు. సకాలంలో పరికరాలు, వేతనాలను అందించేలా చూడా లని ఉపాధిహామీ కూలీలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న అంబుడ్స్‌మన్

ఓటర్ సర్వేలో తప్పిదాలు జరగొద్దు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - పాములపాడు

ఓటు నమోదు సర్వేలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా బిఎల్వోలు ఇంటింటి సర్వే జాగ్రత్తగా నిర్వహించాలని ఆత్మకూర్ ఆర్డీవో దాసు సూచించారు. శనివారం పాములపాడు తహశీల్దార్ కార్యాలయం నందు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఆర్డిఒ దాసు, తహశీల్దార్ రత్న రాధిక ఇంటింటి సర్వేపై సమీక్ష నిర్వహించారు. సర్వేలో వస్తున్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటరు సర్వేలో వాలంటీర్లను ఎలాంటి పరిస్థితుల్లో అనుమతించరాదని, సర్వే వారి ప్రమేయం లేకుండా చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించాలన్నారు. ఈనెల 21 నాటికి సర్వే పూర్తి చేయాలన్నారు. ఫారం -6 ద్వారా కొత్త ఓటర్ నమోదు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సర్వేలో ఎవరైనా తప్పులు చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఎల్ఓలు పాల్గొన్నారు.


బిఎల్ఒలతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ , తహశీల్దార్

లబ్ధిదారులు త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలి : చైర్మన్


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

జగనన్న కాలనీలలో లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ కోరారు. శనివారం డోన్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని నూతన మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఛాంబర్ నందు మున్సిపల్ చైర్మన్ ఉడుములపాడు, దొరపల్లెగుట్టకు సంబంధించిన జగనన్న కాలనీల హౌసింగ్ అధికారులచే రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ జగనన్న కాలనీలలో 3350 మందికి ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని, ఇప్పటివరకు 86 శాతం లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, 40 శాతం మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం సిమెంట్, ఐరన్ ఇసుక వెంటనే ఇస్తున్నందువలన లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. జగనన్న కాలనీలలో ఎలక్ట్రికల్ పోల్స్ వైరింగ్ చేయడం జరిగిందని 950 ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా మీటర్లను బిగించడం జరిగిందని తెలియజేశారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించు కునే లబ్ధిదారులకు ప్రభుత్వం 1,80,000 మంజూరు చేస్తుందని తెలిపారు. పట్టణ ప్రజలు అర్హత ఉన్న వారు ఈ అవకాశాన్ని వెంటనే సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,హౌసింగ్ డిఇ రాజశేఖర్, హౌసింగ్ ఏఈ వీరేంద్ర ,మున్సిపల్ ఏఈ సురేష్,హితేష్ ,సచివాలయల ఆమ్యూనిటీస్ తదితరులు పాల్గొన్నారు.

కోట్లు ఖర్చు పెడుతున్నా తీరని నీటి సమస్య : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

సుండి పెంట కాలనీలో కోట్లు ఖర్చు పెడుతున్న నీటి సమస్య మాత్రం కొలిక్కి రావడం లేదని ఉమ్మడి జిల్లా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం అన్నారు. శనివారం భగత్ సింగ్ గ్రంథాలయంలో ఆయన మాట్లాడుతూ సుండి పెంటకు కూతవేటు దూరములో కృష్ణా నది నీరు ఉన్న కాలనీకి నీటి సమస్య తప్పడం లేదని అన్నారు. కాలనీలో కోట్లు ఖర్చు పెట్టి ట్యాంకులు నిర్మించారని నీటిని పంపింగ్ చేయు విధానములో పప్పులో కాళ్లు వేస్తున్నారని, కాలనీకి 15 రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. ప్రజలు ఈ మధ్యకాలంలో సుండి పెంట గ్రామ పంచాయతీ అయ్యిందని కాలనీ వాసులకు దిగులు లేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ నీటిని పంపిణీ చేయు ఫిల్టర్ హౌస్‌ను గ్రామపంచాయతీ వారు స్వాధీన పరచు కోమంటే నెలకు రూ.20 లక్షల వరకు విద్యుత్ బిల్లు వస్తున్నదని, సిబ్బంది కొరత ఉన్నదని చెబుతున్నారన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇప్పటికీ నీటి సమస్యపై ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నదని, అధికారుల సమ న్వయ లోపమా,గుత్తేదారుల అలసత్వం అర్థం కావడం లేదన్నారు.నీటి సమస్యను తీర్చడానికి ఈ మధ్యకాలంలో



శాశ్వత పరిష్కారం చేస్తామన్న పాలకులు నాసిరకం పైపులతో పైపులైన్ నిర్మాణం చేసి వదిలివేశారన్నారు. కూలీనాలి చేసుకొనే నిరుపేద కుటుం బాలు ఉదయాన్నే బ్రతుకు తెరువు కొరకు శ్రీశైల దేవస్థానం పనులకు పోయే వాళ్ళు నీటి కోసము ఎదురుచూస్తున్నారన్నారు. తక్షణమే ప్రభు త్వము మంచినీటి సమస్యపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, గ్రామ పంచాయతీ అధికారులను కోరారు.

నిధులన్నీ జీతాలకే..

- అభివృద్ధి పనులు ఎలా?
- పారిశుధ్యంపై పరిస్థితి ఏంటి?
- రసాభాసగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - చాగలమర్రి

15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చిన వాటిని కేవలం జీతాలకే పంచితే గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితి ఏంటి? పాఠశాలకు నష్టపరిహారం నిధులు ఏంచేశారు? ఇవి మండల సర్వసభ్య సమావేశంలో ఎదురైన ప్రశ్నలు. చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం రసాభాసాగా సాగింది. స్థానిక సమావేశ భవనంలో శనివారం. సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో మహబూబ్ దౌలా ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు వారివారి శాఖల పరిధిలో జరుగుతున్న పురోగతిని వివరిస్తుండగా వారికి గ్రామాల సర్పంచిల నుంచి ప్రశ్నల వర్షం కురిసింది. ఎంఈవో విద్యాశాఖ పరంగా మాట్లాడుతుండగా కలుగొట్లపల్లె గ్రామ సర్పంచి దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ కలుగొట్లపల్లె మజార గ్రామమైన నగళ్లపాడు ప్రాథమిక పాఠశాల స్థలం 10వ జాతీయ రహదారిలో కోల్పోవడంతో దాదాపు రూ. 10 లక్షల నిధులు నష్టపరిహారం వచ్చాయని ఆనిధులు ఏం చేశారు? అని ప్రశ్నించారు. ఇతర శాఖల అధికారులు వారి పురోగతి వివరిస్తుండగా డి. వనిపెంట సర్పంచి బాలీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తమ పంచాయతీకి 15 ఆర్థిక సంఘం నిధులు. రూ.1.66లక్షలు విడుదల య్యాయని, అందులో రూ.1.34 లక్షలు గ్రీన్ అంబాసిటర్ల జీతాలు పెట్టమని డీపీవో చెబితే మిగిలిన రూ.22వేలతో ఏం అభివృద్ధి చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక నిధులు లేక, వచ్చిన అరకొర నిధులను ఇలా జీతాలకు పెడితే గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి వసతులకు నిధులు ఎక్కడి నుంచి తీసుకురావాలని అధికారులను నిలదీశారు. అనంతరం ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు అన్ని శాఖల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో తహశీల్దారు సుభద్రమ్మ, ఉపాధ్యక్షులు ము ల్లారఫీ, ఎంఈవో అనురాధ, ఏఈ కొండారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


అధికారులను నిలదీస్తున్న సర్పంచి బాలీశ్వర్‌రెడ్డి

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేయడమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శనివారం నాడు ఆత్మకూరు మండలంలోని నల్లకల్వ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ఈ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ నల్లకాల తిరుపాలమ్మ, జడ్పిటిసి సభ్యుడు శంకర్ రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, మండల స్థాయి అధికారులు మోహన్ కుమార్, జానకి రాముడు, రమేష్, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.


గడపగడపకులో.. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

పాణ్యం : మండల కేంద్రంలోని సచివాలయం -4 పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి లబ్ధిపొందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. నాయకులు సూర్య నారాయణ రెడ్డి, చందమామ బాబు, కరుణాకర్ రెడ్డి,పాలెం చంద్ర శేఖర్ రెడ్డి,జకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.


పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

'సిద్ధాపురం'కు నిధులు తేవడంలో ఎమ్మెల్యే విఫలం : బుడ్డా

ప్రజాశక్తి - ఆత్మకూరు

సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు తేవడంలో స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి విఫలం అయ్యారని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. ఆత్మకూరు మండలంలోని నల్లమల అడవి సమీపంలో ఉన్న సిద్ధా పురం లిఫ్ట్ ఇరిగేషన్‌ను శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌కు గత ప్రభుత్వంలో రూ.119 కోట్లతో 12 గ్రామాల రైతులకు సాగునీరు అందించేందుకు నిధులు కేటాయించి పూర్తి చేయడంతో పాటు ఈ ప్రాజెక్టును నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని అన్నారు. మెయిన్ కాలువల నుండి పిల్ల కాలువలు తీయడానికి 10 కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ ఈ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న ఆ పనులు చేయలేకపోయిందని అన్నారు. సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ చెరువు పైన పెద్దపెద్ద చెట్లు పెరిగిపోయి చెరువు కట్టకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉన్నప్పటికీ వాటిని తొలగించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నదన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ కింద మరో ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 14 కోట్ల రూపాయలతో అంచనాలు తయారు చేసినప్పటికీ ఆ నిధులు రాబట్టడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమ య్యారని ఆయన విమర్శించారు.


లిఫ్ట్ ఇరిగేషన్ కాలువను పరిశీలిస్తున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి

రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న ఏఈ నాగరాజు గౌడ్

ప్రజాశక్తి-డోన్

రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏఈ నాగరాజు గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం డోన్ పట్టణంలోని ముక్తేశ్వర ఆలయం నందు జిల్లాస్థాయి బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏఈ నాగరాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, దళిత కులాల రైతుల భూముల వివరాలను ఆన్లైన్ నందు ఎక్కించకుండా కొందరు రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై స్పందన కార్యక్రమంలో 25 సార్లు అర్జీలు జిల్లా కలెక్టర్లకు సమర్పించిన చర్యలు లేవని అన్నారు. ఇప్పటికైనా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు మల్లికార్జున స్వామి, జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

-కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్

ప్రజాశక్తి - పాములపాడు

విద్యార్థులు విద్యను ఇష్టంతో అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కస్టమ్స్ ఆఫీసర్ ఆనంద్ సూచించారు. శనివారం నాడు పాములపాడు ఏపీ మోడల్ స్కూల్ నందు ఆనంద్ తమ సొంత నిధులతో విద్యార్థుల సౌకర్యార్థం కొరకై లైబ్రరీని ఏర్పాటు చేశారు లైబ్రరీ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో మార్పులు తెచ్చి విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపల్ నాగ రవీంద్రుడు ఆనంద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్, శాప్ జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్, బీసీ సంఘం నాయకులు గట్టు శివశంకర్ గౌడ్, ఎల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న వేల్పుల ఆనంద్

'1998 డిఎస్‌సి అభ్యర్థులకు న్యాయం చేయండి'


మాట్లాడుతున్న 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ సంఘం నాయకులు డాక్టర్ ఈపనగండ్ల శ్రీనివాసులు, సంజీవ్ కుమార్, చెన్న కృష్ణయ్య

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 1998 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ సంఘం నాయకులు డాక్టర్ ఈపనగండ్ల శ్రీనివాసులు, సంజీవ్ కుమార్, చెన్న కృష్ణయ్య, తదితరులు అన్నారు. శనివారం పట్టణంలో డీఎస్సీ అభ్యర్థులు సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము బీసీ, ఎస్సీ,ఎస్టీ, ఫిజికల్ హ్యాండీక్యాప్ లను పూర్తిగా విస్మరించిందన్నారు. 98 డీఎస్సీలో క్వాలిఫై అయిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశము కల్పిస్తానని ప్రకటించి, కొంతమందికే ఉద్యోగాలు కల్పించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 1998 డిఎస్సి లో క్వాలిఫై అయిన బీసీ, ఎస్సీ ,ఎస్టీ వారందరికీ ఉద్యోగ అవకాసం కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రమణ, చెన్నయ్య, రాజశేఖర్, కేశాలు, వెంగన్న, సుందరం, రాజు, శివమ్మ, విజయ, భాగ్యమ్మ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాలి

ఇ-ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

బాల్య వివాహాలను అరికట్టేందుకు అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సిడిపిఓ తేజేశ్వరి అన్నారు. శనివారం పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ భవనంలో వివాహాల నిరోధక చట్టం, భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభా వివేకవతి, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ మరియు సూపర్వైజర్లు, అన్ని శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఒ తేజేశ్వరి

'రాంకో' యాజమాన్యం నుండి పరిహారం ఇప్పించండి

- మాజీ సర్పంచ్ వంకదార రవి కుమార్

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని కలవటాల గ్రామ సమీపంలో నిర్మించిన రాంకో సిమెంట్ పరిశ్రమ వారి నుండి తమకు రావలసిన పరిహారం ఇప్పించి, ఉపాధి కల్పించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కలవటాల మాజీ సర్పంచ్ వంకదార రవికుమార్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాంకో సిమెంట్ పరిశ్రమ అధికారులు ఇచ్చిన కాంట్రాక్టు మేరకు ఇటిక్యాల నుండి చింతలయపల్లెకు వెళ్లే రహదారిలో 2000 చెట్లను నాటించడం జరిగిందని, అందుకు రూ.83 లక్షలు రావాల్సి ఉందన్నారు. అధికారులు స్పందించి తమకు రావాల్సిన నగదుని ఇప్పించాలని కోరారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

సెప్టెంబర్ 9వ తేదీ నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. శనివారం మండల లీగల్ సర్వీస్ కమిటీ నందికొట్కూర్ కోర్టు ఆవరణంలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని మాట్లాడారు.కోర్టు ఆవరణంలో ప్రతిరోజు జరిగే ఫ్రీ లోక్ అదాలత్ కేసులు ను సెటిల్ చేసుకోవాలని సూచించారు.

6న జూడో జిల్లా జట్టుకు ఎంపిక

ప్రజాశక్తి -నందికొట్కూరు టౌన్

కర్నూలు, నంద్యాల జిల్లాలకు జూడో ఓపెన్ సెలక్షన్స్ ఈనెల 6న నందికొట్కూరు పట్టణంలోని శ్రీ నవనంది హైస్కూల్ ఆవరణంలో జరుగుతాయని జిల్లా జూడో సీఈవో బి శ్రీధర్ ,సెక్రటరీ బి.శ్రీకాంత్, ప్రెసిడెంట్ ఎస్ శ్రీధర్ రెడ్డి శనివారం తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డుతో పాటు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ను తీసుకొని రావాలని వారు పేర్కొన్నారు.

టిడిపి నాయకులు కాగడాలతో నిరసన

ప్రజాశక్తి - పాములపాడు

పుంగనూరులో చంద్రబాబు పర్యటనలో టిడిపి కార్యకర్తలు, నాయకులపై చేసిన దాడికి నిరసనగా పాములపాడు మండల కేంద్రంలో టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు మధు కృష్ణ ఆధ్వర్యంలో శనివారం కాగడాల ప్రదర్శన నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ సెల్ టిడిపి రాష్ట్ర నాయకులు జయసూర్య, పగిడ్యాల మండలం టిడిపి కన్వీనర్ పి.మహేశ్వర్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఉస్మాన్ బాష, పాపిరెడ్డి వెంకటేశ్వర్లు, గోపాల్, వినోద్, ప్రసాద్, మా బాష, మధు, మహేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

'డబ్బా పాలు వద్దు.. తల్లిపాలు ముద్దు'

ప్రజాశక్తి - మహానంది

డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దని ఎంపిహెచ్ ఈవో హుస్సేన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆర్ఎస్ గాజులపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి ఉష,ఆశా వర్కర్లు నాగమణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు బాగు చేయకపోవడం ఎమ్మెల్యే అసమర్థతే : బిసి

ప్రజాశక్తి - అవుకు

బనగానపల్లె నియోజకవర్గం లో ఏ ప్రాంతానికి వెళ్లిన ఏ గ్రామానికి వెళ్ళినా రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని ఇంతవరకు రోడ్లను బాగు చేయలేకపోవడం అసమర్థ ఎమ్మెల్యేకు నిదర్శనం అని బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అవుకు మండలంలోని రామాపురం గ్రామంలోని జాతీయ రహదారి పూర్తిగా శిథిలమై అధ్వానంగా మారడంతో రోడ్లను బాగు చేయరా అంటూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని కరెంట్ ఆఫీస్ నుండి రామాపురం బస్టాండ్ వరకు పాదయాత్ర చేస్తూ గుంతలు పడిన రోడ్డు మార్గాన్ని ప్రజలతో కలిసి చూపిస్తూ ఇంతటి ఘోరమైన రోడ్లు ఎక్కడా లేవు అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాటాడుతూ గతంలో రోడ్లపై ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి సవాల్ విసిరానని కానీ ఇంతవరకు సవాల్ ను స్వీకరించకపోవడం విడ్డూరం అని అన్నారు. రోడ్లను వేయడం చేతకాకపోతే తనకు చేతకాలేదు అని సమాధానం చెప్తే రోడ్లు బాగు చేసే బాధ్యతను నేను స్వీకరిస్తాను అని బిసి సవాల్ విసిరారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెలూన్ గుహలు పక్కనే ఉండటంతో ఎంతోమంది వివిధ ప్రాంతాల నుంచి విహారయాత్రకు యాత్రికులు వస్తూ ఉంటారని నిత్యం రోడ్లపై వెళుతూ ఇదేం రోడ్లు కర్మ రా బాబు అంటూ ముక్కున వేలు వేసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రోడ్లను బాగు చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ఐ వి ఉగ్రసేనారెడ్డి, ఎస్ రామకృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


దెబ్బతిన్న రోడ్డు మార్గాన్ని చూపిస్తున్న బీసీ జనార్దన్ రెడ్డి

ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్ష : జడ్జి

ప్రజాశక్తి - ఆత్మకూర్

విద్యార్థిని, విద్యార్థులు చదువుతున్న కళాశాలలో రాగింగ్ చర్యలకు పాల్పడితే చట్టంలో కఠిన శిక్షలు విధించే అవకాశాలు ఉన్నాయని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం నాడు ఆత్మకూరు పట్టణంలోని తెరిసా జూనియర్ కాలేజ్ నందు ర్యాగింగ్ చర్యలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడడం వల్ల విద్యార్థుల జీవితాలను నాశనం అవుతాయని, బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. కళాశాల యాజమాన్యం కాలేజీలో యాంటీ ర్యాగింగ్ స్క్వార్డు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, న్యాయవాదులు మాణిక్యాలరావు, సుదర్శనం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వి వెంకటేశ్వరరావు

ఉపాధ్యాయులపై కక్ష సాధింపు మానుకోవాలి : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య ధోరణి కక్ష సాధింపు ధోరణి మానుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మాధవ స్వామి కోరారు. శనివారం పట్టణంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జె. వెంకట కృష్ణుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాధవస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు వెళ్ళినప్పటికీ ఫేషియల్ యాప్‌లో ఏర్పడుతున్న సాంకేతిక సమస్య వల్ల అర్థగంట నుండి గంట వరకు అటెండ్స్ పడడం లేదని, ఇందుకోసం ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీస్‌లు ఇవ్వడం సరికాదన్నారు. అమరావతి వచ్చి ప్రిన్సిపల్ సెక్రటరీని ఉపాధ్యాయులు కలవాలని ఆదేశాలు ఇవ్వడం దారుణం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అనేక రకాలుగా ఉంటారని వారిలో నుంచి 100% ఫలితాలు ఎలా సాధ్యమవుతుందో తెలపాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులతో బోధనేతర పనులు చేయించడమే కాక బోధనకు సంబంధించి వారానికి 38 పిరియడులు కేటాయించి పని భారాన్ని పెంచారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య ధోరణి నిరంకుశ ధోరణి విడనాడి స్నేహపూర్వక వాతావరణాన్ని కలిగించాలని కోరారు. ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎం మధుసూదన్ రావు, రాష్ట్ర కౌన్సిలర్లు వి. సుబ్బరాయుడు,జె. రామకృష్ణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రామకష్ణ, నాయకులు కుమార్ బాబు, కె.రమేష్, కె. గోవింద నాయక్, ఎస్.పోలియ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాధవస్వామి

చదువుతోపాటు వ్యక్తిగత శుభ్రత అవసరం

ప్రజాశక్తి - బేతంచెర్ల

విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి చదువుతోపాటు ఆరోగ్య శుభ్రత అవసరమని డాక్టర్ రాజేష్ అన్నారు. శనివారం బేతంచెర్ల మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువులో ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగడానికి శుభ్రత ఒక భాగం అని సూచించారు. కనుక ఉన్నత చదువులు చదివి ఆశించిన లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ,మద్దిలేటి స్వామి పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నులిపురుగు నివారణ దినోత్సవ పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - మహానంది

ఈ నెల 10న జరుగు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమానికి సంబంధించి వాల్ పోస్టర్‌ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ఎంపీడీవో శివ నాగజ్యోతిలు శనివారం మండల పంచాయతీ రాజ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనం తరం ఎంపిడిఒ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎలకు నులి పురుగుల నివారణ కార్యక్రమంపై అవగాహన కల్పించి, వారికి ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్‌బిఎస్‌కె కోఆర్డినేటర్ డాక్టర్ కాంతారావు నాయక్, ఎంపిహెచ్ఈఓ. విజయ్ రెడ్డి, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎగువ అహోబిలంలో ఉచిత బస్సు ఏర్పాటు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఎగువ అహోబిలం వెళ్లే భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ వారు దేవస్థానం వారి అభ్యర్థన మేరకు శనివారం కారంజ నరసింహ స్వామి ఆలయం నుండి ఎగువ అహోబిలం వరకు ఉచిత బస్సును ఏర్పాటు చేశారు. అహోబిలం 46వ పీఠాధిపతి విజ్ఞప్తి మేరకు ఆళ్లగడ్డ ఆర్టీసీ అధికారులు సౌకర్యం ఏర్పాటు చేశారు. సహకరించిన ఆర్టీసీ అధికారులకు అహోబిల మఠం అధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఎగువ అహోబిలం ఆలయం క్యూలైన్లలో స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు పీఠాధిపతి స్వామి ఆదేశాల మేరకు ఉచిత ప్రసాదం అందించే ఏర్పాటు చేసినట్లు కమ్యూనికేషన్ అధికారి సేతురామన్ తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - గడివేముల

మండలంలోని బిలకలగూడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీ అయిన వెళ్లిన ఉపాధ్యాయులు రవి కుమార్, శ్రీధర్, గుల్జార్‌లను పాఠశాల ఇంచార్జీ హెచ్.ఎం రాంబాబు రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శ్యామల, హేమలత, సుజాత, లక్ష్మి ప్రసన్న, జవేరియా, సోహైబ్, సర్దార్ బాషా కలిసి సన్మా నించారు. ఈ కార్యక్రమానికి బహుజన టీచర్స్ ఫెడరే షన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్, సి ఎస్ ఆర్ మేనేజర్ రవి కుమార్, సర్పంచ్ నారాయణ ప్రత్యేక అతిథిగా హాజరై ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని నల్లకాల్వ గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కార్యాలయాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ సమన్వయ కర్త భువనేశ్వర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ పుస్తెల వెంకటరమణ, ఎంపీటీసీ పుస్తెల శాంతమ్మ, జడ్పీటీసీ చైర్మన్ జి శివశంకర్ రెడ్డి, ఎంపీపీ నల్లకాల్వ తిరుపాలమ్మ, వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ వి కొండల రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎం.బాలస్వామి, వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయులు, వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు. రైతులు రైతుభరోసా కేంద్రం సేవలను విత్తనం నుండి విక్రయం వరకు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.